క్లుప్తంగా

'వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి'



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కంచిలి: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని బూరగాం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, నేతలు ఇప్పిలి కృష్ణారావు, మద్దు వెంకటరావు, మద్దిలి భీమారావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు



చిన్నబజారులో ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

టెక్కలి: పట్టణంలో దేవదాయ ధర్మాదాయ స్థలంలో ఆక్రమణలను అధికారులు శుక్రవారం తొలగించారు. ఈవో వి.వి.ఎస్.నారాయణ ఆధ్వర్యంలో పోలీసుల సాయంతో స్థానిక లక్ష్మణ బాలాజీ మఠం, శ్యామసుందర స్వామి దేవస్థానంకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను తొలగించారు. ఇదిలా ఉండగా ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా తొలగింపులు చేశారంటూ పలువురు వాపోయారు. వీటితో పాటు పట్టణంలో మిగిలిన చోట్ల దేవదాయ స్థలాల్లో ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు.

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ బి.అప్పలస్వామి హెచ్చరించారు. మండలంలోని రాజాం పంచాయతీ పరిధి ధర్మపురం గ్రామంలో సర్వే నంబర్ 337–1లో గల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకోవడంతో, గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు పవిత్ర, గీతాంజలి, పంచాయతీ కార్యదర్శి కల్యాణితో కలిసి ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు అభినందనలు తెలియజేశారు.

'బంద్ విరమించుకోవాలి'



నిరసన తెలుపుతున్న జీడి కార్మికులు

మందస: కార్మికుల ఉపాధిని దెబ్బతీసే జీడి ఫ్యాక్టరీల బంద్‌ను తక్షణమే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు కోరారు. ఈ మేరకు మండలంలోని భైరిసారంగపురం పంచాయతీ రాధాకృష్ణపురం జంక్షన్ వద్ద శుక్రవారం జీడి కార్మికులతో కలసి నిరసన తెలిపారు. కార్మికులకు ఉపాధి కల్పించాలని, బంద్ కాలానికి వేతనాలకై ఎటువంటి స్పష్టత ఇవ్వకుండా జీడి యాజమాన్యాలు బంద్ నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. బంద్ పేరుతో జీడి పరిశ్రమల యాజమాన్యాలు అటు రైతాంగాన్ని ఇటు కార్మికులను దోచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. పరిశ్రమల్లో పని చేస్తున్న సుమారు 25వేల మంది కార్మికులు ఉపాధి లేకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు రైతులు జీడి మద్దతు ధర పెంచాలని పోరాటం చేస్తున్నారని, పరిశ్రమలను బంద్ చేసి, అన్యాయం చేస్తున్నారన్నారు. ఫ్యాక్టరీలు తెరుచుకునేలా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కె.కేశవరావు, జీడి కార్మికుల సంఘం ప్రతినిధులు సరస్వతి, బాలమ్మ, చంద్రావతి, పద్మావతి, మోహిని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కంచిలి: మండలంలో పెద్దశ్రీరాంపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు అభివృద్ధి పనులను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు తాండ్ర సురేష్, తలగాన భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: తాళ్లభద్రలో ధ్రువపత్రాలు అందజేస్తున్న చైర్మన్ గిరిబాబు తదితరులు



సోంపేట: పాత్రకొండలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



ఇచ్ఛాపురం: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైస్ చైర్‌పర్సన్ భారతి దివ్య తదితరులు

జగనన్న సురక్ష.. అర్హులకు రక్ష

జగనన్న సురక్ష కార్యక్రమం అర్హత ఉన్నా సాంకేతిక కారణాలతో పథకాలు అందుకోలేకపోయిన లబ్ధిదారులకు రక్షణగా నిలుస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో జగనన్న సురక్ష క్యాంపులు జోరుగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా సాంకేతిక సమస్యలతో పథకాలు అందనివారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నారు. కావాల్సిన ధ్రువపత్రాలను వెంటనే జారీ చేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కంచిలి: జలంత్రకోటలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు



సంతబొమ్మాళి: బావనపాడులో ధ్రువపత్రాలను అందజేస్తున్న కెల్లి జగన్నాయకులు తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో లబ్ధిదారులకు సేవలు అందిస్తున్న ఉద్యోగులు



ఇచ్ఛాపురం: ధ్రువపత్రాలు అందజేస్తున్న వైస్ చైర్‌పర్సన్-2 స్వర్ణమణి



మందస: దున్నవూరులో మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య



కవిటి: నెలవంకలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ పద్మ తదితరులు

ఆర్థిక అసమానతలు రూపుమాపడమే లక్ష్యం



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

పలాస: సమాజంలోని ఆర్థిక అసమానతలు రూపుమాపడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని బొడ్డపాడు గ్రామంలో సర్పంచ్ తామాడ మదన్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉండి సాంకేతిక సమస్యలతో ఎవరూ పథకాలకు దూరమవ్వకూడదనే ఉద్దేశంతో జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అర్హత ఉంటే సంక్షేమ పథకాలు పొందడం ప్రజల హక్కుగా భావిస్తున్నామన్నారు. దేశంలో ఇంటి వద్దకే వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం మనదేనని పేర్కొన్నారు. ప్రతీ మహిళకు అమ్మఒడి మొదలు అనేక రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.

ప్రస్తుతం పేదింటి పిల్లలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బడిబాట పడుతున్నారని వెల్లడించారు. జగనన్న సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఉంగ సాయికృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టి, జేసీఎస్ ఇన్‌చార్జి దువ్వాడ రవి, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు, ఎంపీటీసీ మద్దిల పాపారావు, తహసీల్దార్ మధుసూదనరావు, ఈవోపీఆర్డీ మెట్ట వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి తదితరులు



నందిగాం: కొత్తగ్రహారంలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న పేరాడ తిలక్ తదితరులు



కాశీబుగ్గ: సూదికొండలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రకృతి వ్యవసాయంతో మేలు



విత్తన శుద్ధి చేస్తున్న రైతులు

మందస: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు జరుగుతుందని నేచురల్ ఫార్మింగ్ అగ్రికల్చర్ అధికారి కె.బాబాజీ, సబ్ డివిజనల్ యాంకర్ ఎస్.ధనుంజయ, మండల కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ పాండవ కృపాసింధు అన్నారు. మండలంలోని చిన్నబరంపురం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు మారితే సమాజానికి మేలు కలుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వస్తాయని, అదేవిధంగా ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తన శుద్ధి చేయాలని, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నవ ధాన్యాలు తప్పక వినియోగించాలని సూచించారు. పెరటి తోటల పెంపకాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, దీంతో వారి కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధిస్తాయన్నారు. అనంతరం రైతులు సామూహిక విత్తన శుద్ధి చేసి, జీవామృతాన్ని తయారు చేశారు. కార్యక్రమంలో ఎంసీఆర్పీ కంచరాన లక్ష్మణరావు, మందస, నర్సింగపురం ఐసీఆర్పీలు కరుణ, లక్ష్మీనారాయణ, భారతి, శివశంకరి తదితరులు పాల్గొన్నారు.

జేఎల్‌ఎంపై ఫిర్యాదు



కంచిలి: ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను నిలదీస్తున్న లబ్ధిదారులు

టెక్కలి: తనకు వచ్చిన విద్యుత్ చార్జీను తగ్గిస్తానని చెప్పి జేఎల్‌ఎం బి.భాస్కరరావు రూ.1,500 లంచం తీసుకున్నారని టెక్కలి చిన్నబజారువీధికి చెందిన లండ కుమార్ అనే వినియోగదారుడు విద్యుత్ శాఖ ఏడీఈకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. సర్వీస్ నెంబర్ 10148 గల విద్యుత్ కనెక్షన్‌కు సంబంధించి మీటరు కాలిపోవడంతో మార్చిలో కొత్త మీటరు ఏర్పాటు చేశారని, అయితే జూన్‌లో రూ.11 వేల బిల్లు రావడంతో తగ్గిస్తానని చెప్పి లంచం తీసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై దర్యాప్తు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.

ఇంజినీరింగ్ అసిస్టెంట్‌పై ఆరోపణలు

కంచిలి: మండలంలోని జలంత్రకోట గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ దువ్వాడ వసంత్‌పై సచివాలయ పరిధిలో ప్రజలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తూ, రాతపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సచివాలయం ఆవరణలో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభలో అధికారుల సమక్షంలో వసంత్‌ను నిలదీశారు. జగనన్న కాలనీ ఇళ్లు ఇప్పిస్తానంటూ లబ్ధిదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరెడ్డికి వివరణ కోరగా.. ఇతనిపై గతంలో వచ్చిన ఆరోపణలతో మెమో జారీ చేయడం జరిగిందన్నారు. తాజా ఆరోపణలపై అవసరమైన చర్యలకు జిల్లా పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్‌కు సిఫారసు చేసినట్లు తెలియజేశారు.

సంక్షిప్తంగా..

వైఎస్సార్ జయంతి వేడుకలు నేడు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో శనివారం నిర్వహించనున్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు విజయవంతం చేయాలని ఎంపీపీ బోర పుష్ప శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం లొద్దపుట్టి ధనరాజులమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు.

టెక్కలి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం టెక్కలిలో నిర్వహించనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9 గంటలకు నియోజకవర్గంలోని అన్ని విభాగాలకు చెందిన నాయకులంతా వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకోవాలని కోరారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఇచ్ఛాపురం రూరల్: అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి పోలీసులు పెద్ద మనసు చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గత కొంతకాలంగా ఒడిశాకు చెందిన మిశ్రా అనే యాచకుడు లొద్దపుట్టి పంచాయతీ జగన్నాథపురం గ్రామ దేవత ఆలయ పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి బుధవారం రాత్రి కన్నుమూశాడు. బంధువులు ఎవరూ మృతదేహం కోసం రాకపోవడంతో స్పందించిన రూరల్ పోలీసులు దహన సంస్కారాలకు సిద్ధమయ్యారు. పట్టణ హెడ్ కానిస్టేబుల్ రామారావుతో పాటు రూరల్ పోలీసు కానిస్టేబుల్ వై.నారాయణరావులు శుక్రవారం బాహుదానది వద్ద శాస్త్రోక్తంగా దహన సంస్కారాలు జరిపారు.

ఘనంగా వన మహోత్సవ వారోత్సవం

కాశీబుగ్గ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లోని భాష్యం స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కల ఆవశ్యకతను తెలియజేస్తూ వన మహోత్సవ వారోత్సవాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా మొక్కలను పెంచండి వాతావరణాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డీవీ కృష్ణారావు, పాఠశాల సీఈవో సత్యం, జెడ్‌ఈవో శివ, హెచ్‌ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవం నేడు

కాశీబుగ్గ: పలాస మార్కెట్ కమిటీ యార్డులో ఉన్నటువంటి డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించనున్నట్లు వ్యవసాయ సహాయ సంచాలకుడి కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

సోంపేట: సమీకృత వ్యవసాయ ప్రయోగశాలలతో రైతులకు అధిక ప్రయోజనం చేకూరుతుందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. శనివారం సోంపేటలో సమీకృత వ్యవసాయ ప్రయోగ శాల ప్రారంభాన్ని పురస్కరించుకుని అధికారులతో కలిసి కార్యాలయాన్ని శుక్రవారం పరిశీలించారు. ఆయనతో పాటు వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, నగిరి శరత్, బి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 1 వరకు బంద్‌కు ఒప్పుకోలేదు

కాశీబుగ్గ: పలాస పరిసర ప్రాంతాల్లో ఆగస్టు 1వ తేదీ వరకు జీడి పరిశ్రమల బంద్‌కు తాము ఒప్పుకోలేదని పలాస కాష్యూ, రైస్ మిల్లర్స్ కార్మిక అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శుక్రవారం స్పష్టం చేశారు. పలాసలో ఉన్నటువంటి ఆ సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికులు, యాజమాన్యం మధ్య శాంతియుతమైన వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో రెండు వారాల బంద్‌కు మాత్రమే సుముఖత చూపించామన్నారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, అధ్యక్షుడు కోనేరు భీమారావు, కార్యదర్శి బొమ్మాళి తాతయ్య, తామాడ రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట

కంచిలి: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండల కేంద్రం కంచిలి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ఆర్.కామరాజు అధ్యక్షతన అమ్మఒడి ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి పిల్లల ఉత్తమ భవిష్యత్ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. పథకాలు ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఎంఈవో-2 కె.చిట్టిబాబు, ఇప్పిలి కృష్ణారావు, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు వంకల దుర్యోధన, లండ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

టెక్కలి రూరల్: టెక్కలి జిల్లా ఆస్పత్రిలో జీడీఏగా పనిచేస్తున్న కుమార్ తండ్రికి ప్రమాదం జరిగిందని తెలుసుకున్న వైద్యులు, అక్కడి సిబ్బంది అతడి వైద్యం కోసం ఆర్థిక సాయం చేశారు. వైద్యానికి సుమారు రూ.1.50 లక్షలు ఖర్చు అవుతుందని తెలియడంతో అండగా నిలిచారు. తమ వంతుగా రూ.31,200లను శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్న ఆయనకు శుక్రవారం అందజేశారు.

సేవలతోనే గుర్తింపు

వజ్రపుకొత్తూరు రూరల్: విధి నిర్వహణలో చేసిన సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని హెచ్‌ఎం తారకేశ్వర్ పండా అన్నారు. మండలంలోని వజ్రపుకొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు చక్రధర్, భాస్కరరావు, భుజంగరావు, తిరుపతిరావు, పూర్ణిమలను పాఠశాలలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పైల గజేంద్ర, కె.రమణ, లండ సాంబమూర్తి, టి.భోజరాజు, బి.ఈశ్వరరావు, ఎం.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.